క్లుప్తంగా

బడిబాట



దుగ్గొండి : మండల కేంద్రంలో స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామస్వామి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా బడిబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ స్కూళ్లలోనే సకల వసతున్నాయని, నిష్ణాతులయిన ఉపాధ్యాయులు తరగతులు బోధిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఐలయ్య, అంగన్‌వాడీ టీచర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా సాంబరాజు



నర్సంపేట : బీజేపీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కీసరి సాంబరాజును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు సాంబరాజుకు సోమవారం నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సాంబరాజు మీడియాతో మాట్లాడారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

10 నుంచి శిక్షణ శిబిరం

పర్వతగిరి : మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ అర్చరీ అకాడమీలో ఈనెల 10 నుంచి 30వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అర్చరీ (విలువిద్య), యోగా, మెడిటేషన్ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఉంటుందని వివరించారు. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు శిక్షణకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం అర్చరీ కోచ్ రేణు మండల్‌ను సెల్ నంబర్ 7838613186, 9959301913నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కమిటీ ఎన్నిక

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జన్ను నర్సయ్య, వైస్ చైర్మన్‌గా మంద రాజేందర్, అధ్యక్షుడిగా మంద రవీందర్, ఉపాధ్యక్షులుగా బాషపాక నర్సయ్య, నరుకుడు నవీన్, కొండేటి కుమారస్వామి, కార్యదర్శులుగా జన్ను రాజు, మంద రవి, మంద దేవేందర్, మంద కనకయ్య, బాషపాక రాజు, మంద దేవదాస్, మంద రాజబాబు, జన్ను మధుమోహన్, జన్ను భిక్షపతి, జన్ను సతీశ్, నరుకుడు మధు, బాషపాక దేవేందర్ ఎన్నికయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వర్ధన్నపేట : ఎదురెదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాలు ఒకదాన్ని మరొకటి ఢీకొట్టగా ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కట్ర్యాల శివారులో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా.. మండలంలోని కడారిగూడెంకు చెందిన సిలివేరు రాజు వరంగల్‌లో విధులు ముగించుకుని వస్తున్న క్రమంలో కట్ర్యాల శివారులోని పెట్రోల్ పంపు వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా వరంగల్ దిశగా వెళ్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు కావడంతో వారిని 108 అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఆర్థికసాయం

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన గోవింద పుష్ప ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి గీసుగొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డు బ్యాంక్ మేనేజర్ పెగ్గళ్ల పాటి లక్ష్మీనారాయణ రూ.5 వేల సాయం అందజేశారు. ఆయన పంపించిన డబ్బును బాధిత కుటుంబానికి స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి సోమవారం అందజేశారు. తొలుత పుష్ప చిత్రపటానికి రామ్మూర్తి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు అవగాహన సదస్సు

సంగెం : మండలంలోని చింతలపల్లిలో నేడు (మంగళవారం) 'రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు' పేరుతో అవగాహనా సదస్సు నిర్వహిస్తామని ఏఓ యాకయ్య తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. మండలానికి చెందిన రైతులందరూ సదస్సుకు హాజరై పంటల సాగుపై శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల కొరతతో ఇక్కట్లు

- పంచాయతీ సిబ్బందికి అదనపు భారం
- కొత్త జీపీల్లో నియామకాల్లేకనే..



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

సంగెం : ఫీల్డ్ అసిస్టెంట్ల కొరతతో మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టడంలో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు అనుగుణంగా ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం చేపట్టకపోవడమే ఇందుకు కారణం. నియామకం లేని దుస్థితిలో పంచాయతీ సిబ్బందికి అదనపు బాధ్యతలు భారంగా మారాయి. ఈ క్రమంలో పథకం అమలులో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.

33 పంచాయతీలు.. 21 మంది ఎఫ్‌ఏలు..

సమ్మె బాట పట్టిన ఎఫ్‌ఏలను 2021లో నాటి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. అదే సమయంలో కొన్ని కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. తొలగింపునకు గురైన ఎఫ్‌ఏలను వారి ఆందోళనతో ఏడాది వ్యవధిలోనే తిరిగి విధుల్లోకి తీసుకున్నా పెరిగిన పంచాయతీలకు అనుగుణంగా ఎఫ్‌ఏల నియామకం చేపట్టలేదు. ఈ క్రమంలో మండలంలోని 33 పంచాయతీలకు 21 మంది ఎఫ్‌ఏలు మాత్రమే ఉన్నారు.

క్షేత్రస్థాయిలో ఎఫ్‌ఏల విధులు కీలకం

గ్రామాల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపు, కూలీలకు పనుల కల్పన, పర్యవేక్షణ, అర్హులకు జాబ్‌కార్డుల జారీ, పని ప్రదేశాల్లో వసతులు, పే స్లిప్పుల అందజేత, తదితర పనులన్నీ ఎఫ్‌ఏలు నిర్వహించాల్సినవే. ఎఫ్‌ఏలు లేని గ్రామాల్లో అనుభవజ్ఞులైన మేట్‌లను గుర్తించి పనులు చేయించే బాధ్యత అప్పగించారు. అలా ఎఫ్‌ఏలు అదనపు బాధ్యతలను సర్దుబాటు చేసుకుంటున్నారు.

కొరవడిన పర్యవేక్షణ.....

గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపైనే ఉంటుంది. ఒక్కో ఎఫ్‌ఏకు 2, 3 పంచాయతీల్లో బాధ్యతలు ఉండడంతో పనుల పర్యవేక్షణ సమస్యగా పరిణమించింది. అనుభవం ఉన్న మేట్‌లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తుండగా కొన్ని గ్రామాల్లో ఆ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాలు లేక, పని ఒత్తిడిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఉపాధి పనులపై దృష్టి సారించలేకపోతున్నారు.

ఈజీఎస్ పనుల పర్యవేక్షణలో తప్పిదాలకు...

ఎఫ్‌ఏల కొరత ప్రభావం ఈజీఎస్ పనుల పర్యవేక్షణలో తప్పిదాలకు దారి తీస్తోంది. వాటికి ఎఫ్‌ఏలు బలి అవుతున్నారన్న వ్యాఖ్యలూ ఉన్నాయి. ఏటా ఈజీఎస్ పనుల్లో తప్పిదాలకు సామాజిక తనిఖీలో ఎఫ్‌ఏలనే బాధ్యులను చేస్తున్నారు. పెరిగిన గ్రామ పంచాయతీలు, కూలీల సంఖ్యకు అనుగుణంగా ఎఫ్‌ఏలను నియమించాలనే ప్రతిపాదనను ప్రభుత్వానికి ఉన్నతాధికారులు నివేదించకపోవడం గమనార్హం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పెరిగిన గ్రామ పంచాయతీలకు అనుణంగా ఉపాధి హామీ పథకంలో ఎఫ్‌ఏలను నియమించాలని కోరుతున్నారు.

సిబ్బందిని సర్దుబాటు చేస్తున్నాం



మండలంలో ఎఫ్‌ఏల కొరత ఉంది. ఎఫ్‌ఏలను పర్యవేక్షించేందుకు కేవలం నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు. ఎఫ్‌ఏలు లేని 12 గ్రామ పంచాయతీల్లో ఈజీఎస్ పనుల పర్యవేక్షణ, ఇతర పనులను పంచాయతీ కార్యదర్శులు చూసుకుంటున్నారు. కొత్త పంచాయతీల్లో, పాత పంచాయతీల్లోని ఖాళీల్లో ఎఫ్‌ఏలను నియమించడం ప్రభుత్వ నిర్ణయం మేరకు జరుగుతుంది. ఆ దిశగా చొరవ చూపుతాం. అవసరమైన చోట సిబ్బందిని సర్దుబాటు చేస్తున్నాం.

- గణేశ్, ఏపీఓ

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



కాలిపోయిన కంకులను పరిశీలిస్తున్న ధర్మారెడ్డి

గీసుకొండ : అగ్నిప్రమాదంలో మొక్కజొన్న పంటలు దగ్ధమై నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లలో అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులను ఓదార్చి ధర్మారెడ్డి మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో రైతులకు సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు చెప్పేదొకటి చేసే దొకటి అని విమర్శించారు. కార్పొరేటర్ మనోహర్, మాజీ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు బెజ్జాల వెంకట్, ఉజ్వల్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణతో విద్యార్థుల వికాసం



రాయపర్తి : శిబిరంలో మాట్లాడుతున్న డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి

- డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి

రాయపర్తి : వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని డీసీఈబీ సెక్రటరీ గారె కృష్ణమూర్తి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు ఈనెల 15 వరకు పలు అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, ఉపేందర్, సురేందర్, శ్రీనివాస్, స్వామి, సంధ్య, నర్సింహులు, రాధ, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ఎంఈఓ సరళ ప్రారంభించి మాట్లాడారు. శిక్షణతో బాలల్లో మానసికోల్లాసంతోపాటు క్రీడల్లో నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. అనంతరం హెచ్‌ఎం తేజావత్ జయ మాట్లాడారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాషు మియా, మధుకర్, పీఎస్ హెచ్‌ఎం సధాకర్‌రెడ్డి, పీఈటీ స్వప్న, సాంస్కృతిక సారథి టీం లీడర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : మాట్లాడుతున్న ఎంఈఓ సరళ

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంఈఓ గాయపు లింగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఆటపాటలతోపాటు స్పోకెన్ ఇంగ్లిష్, ఇతర అంశాల్లో శిక్షణ పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేశ్ బాబు, ఉపాధ్యాయులు శ్రీధర్, పీఈటీ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లిలోని హైస్కూల్ ఏర్పాటు చేసిన శిబిరాన్ని హెచ్‌ఎం భద్రమ్మ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృపాల్, దేవేందర్ తాజుద్దీన్, కిషన్, పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని నెక్కొండ, సూరిపల్లి హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన శిబిరాలను ఎంఈఓ రత్నమాల ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రంగారావు, పరమేశ్వర్, కరాటే మాస్టర్లు గడ్డల రాజు, వీరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



నర్సంపేట : సిబ్బందితో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

- సహకార శాఖ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

నర్సంపేట : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సహకార శాఖ నోడల్ ఆఫీసర్, చెన్నారావుపేట సొసైటీ ఇన్‌చార్జ్ అధికార ఈగ వెంకటేశ్వర్లు నిర్వాహకులను కోరారు. చెన్నారావుపేట పాత సొసైటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోళ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. రైతులు తేమ శాతాన్ని సరిచూసుకుని ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ సీఈఓ చిట్టి రవి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ మహ్మద్ సలీమ్, తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లిలో..

నల్లబెల్లి : మండలంలోని నాగరాజుపల్లి, లెంకాలపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నరకం ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తోందని తెలిపారు. కార్యక్రమాల్లో ఏపీఎం సునీత, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్, నాయకులు జిల్లా మునేందర్, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ



నల్లబెల్లి : మండలంలోని గోవిందాపూర్‌లో ఉపాధి హామీ కూలీలకు ఆశ కార్యకర్త సుజాత సోమవారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో రోజూ సుమారు 4 లీటర్ల చొప్పున నీటిని తాగాలని సూచించారు. పని చేసే సమయంలో వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

'తాటిచెట్ల దహనం సరికాదు'



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామ శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని సుమారు 150 తాటిచెట్లను సదరు కళాశాల యాజమాన్యం దహనం చేయడం సరికాదని గౌడ సంఘం అధ్యక్షుడు మర్ద సతీశ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం దహనమైన తాటిచెట్లను సోమవారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడారు. కళాశాల ఆవరణలో తాటిచెట్ల నుంచి కల్లు అమ్ముకుంటూ అనేక గీత కార్మిక కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తాటిచెట్ల దహనంపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు బాధిత గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాయిబాబా, ప్రసాద్, రాజాగౌడ్, సునీల్, అరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

'మెడికల్, లీగల్ సహకారం అందిస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న సుప్రియ

నర్సంపేట రూరల్ : జికెనామ్ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్, లీగల్ సహకారం అందిస్తామని ట్రస్ట్ ప్రాజెక్టు చైర్మన్ సుప్రియా రత్నకుమార్‌గౌడ్ తెలిపారు. నర్సంపేట కోర్టు ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరాదరణకు గురైన ప్రజలకు మెడికల్, లీగల్ సర్వీస్ అందించేందుకు ఈ ట్రస్టును ఏర్పాటు చేశామని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రస్ట్ హెల్త్‌కార్డుతో ఉచిత ఓపీ, డయాగ్నోస్టిక్స్ పరీక్షలపై 50 శాతం రాయితీ ఉంటుందని, ఉచిత వైద్య శిబిరాలు, అవగాన సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్డులను దివ్యాంగులు, అనాథలు, బీపీఎల్ కుటుంబాలు, ఒంటరి మహిళలు, తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు అందిస్తామని తెలిపారు. ఈనెల 15 నుంచి ఆగస్టు 15 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాల కోసం 7207024416, 9581226703 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే లక్ష్యం

- సీపీఐ జిల్లా కార్యదర్శి రవి

నర్సంపేట : దోపిడీ, పీడన లేని సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి తెలిపారు. పట్టణంలోని మాదన్నపేట రోడ్డు సీపీఐ కాలనీలో కమ్యూనిస్టు నేత పంజాల చంద్రమౌళి 8వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి స్తూపం వద్ద అరుణ పతాకాన్ని రవి ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రమౌళి అనేక భూపోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచారని గుర్తు చేశారు. చంద్రమౌళి ఆశయాలను కొనసాగించాలని శ్రేణులను కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్, జిల్లా సహాయ కార్యదర్శులు బాషుమియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేశ్, తోట చంద్రకళ, జిల్లా నాయకులు కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, భానోతు వీరూనాయక్, చింతకింది కుమారస్వామి, యాకయ్య, నాగరాజు, అక్బర్, ఇల్లందుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్‌నాయక్‌కు డాక్టరేట్



రాయపర్తి : మండలంలోని సన్నూరు శివారులోని బాలునాయక్‌తండాకు చెందిన భూక్య రాజేశ్ నాయక్ హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాజేశ్‌కు యూనివర్సిటీ ప్రతినిధులు 'డాక్టర్ ఆఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్' అవార్డు అందజేసి సత్కరించారు. నిరుద్యోగులకు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పించడంతోపాటు నిరాశ్రయులకు అన్నదానం వంట సేవలు నిర్వహించిన క్రమంలోనే తనకు డాక్టరేట్ అందజేసినట్లు రాజేశ్ మీడియాకు తెలిపారు. డాక్టరేట్ తన బాధ్యత మరింత పెంచిందని ఆయన చెప్పారు.

జన, కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం



నర్సంపేట : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



దుగ్గొండి : మండల కేంద్రంలో..

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

నర్సంపేట : జన, కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్ తెలిపారు. దేశవ్యాప్త జన, కులగణనను స్వాగతిస్తూ పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన ప్రధాని మోదీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రధాని మోదీ జన, కులగణన చేపట్టడానికి నిర్ణయించడం చరిత్రాత్మకమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకుడు ఠాకూర్ రవీందర్ సింగ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పాదిళ్ల రాంచందర్, నర్సంపేట మండల అధ్యక్షుడు తనుగుల అంబేడ్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేశ్, సామల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లిలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తనుగుల అంబేడ్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం ఆంజనేయులు, తాళ్లపల్లి రాము, భట్టు మదన్, ఉపాధ్యక్షులు వనమ్మ, సుదర్శన్, జింకోజు మహేశ్, పురాని రమేశ్, రవీందర్, కందికొండ రాజేశ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా నాయకుడు బానోతు రమేష్, పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెల్పూరి రాజు, మండల ఉపాధ్యక్షులు యాదగిరి నవీన్, పొగాకు విఘ్నేశ్, సకినాల నరేశ్, మండల ప్రధాన కార్యదర్శులు కాతరబాజి చిరంజీవి, కొండపాక మధు, తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ వలసదారులను పంపించాలి'



నర్సంపేట : చెన్నారావుపేట తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట/నర్సంపేట రూరల్/ఖానాపురం/రాయపర్తి : పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి భారత్‌కు వచ్చి నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను వారి దేశాలకు పంపించాలని కోరుతూ నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, రాయపర్తి మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లకు బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు సందీప్, చెన్నారావుపేట, ఖానాపురం, రాయపర్తి మండలాల అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్, రాధారపు అశోక్, నూనె అనిల్ మాట్లాడారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు అక్కడి ముస్లింలను భారత్‌కు పర్యటకులుగా పంపిస్తూ ఇక్కడే నివాసం ఉంచుతోందని విమర్శించారు. పహెల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర హోం శాఖ తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రాల పర్యటనకు వచ్చి భారత్‌లో స్థిరపడ్డ రోహింగ్యాలను పంపించాలని కోరారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్లుగా వెంకటేశ్వర్లు, శేఖర్



నర్సంపేట : సర్టిఫికెట్ అందుకుంటున్న వెంకటేశ్వర్లు



నెక్కొండ : సర్టిఫికెట్ అందుకుంటున్న శేఖర్

నర్సంపేట/నెక్కొండ : ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ ట్రైనర్లుగా చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ తెలుగు అధ్యాపకుడిగా పని చేసిన పర్నా వెంకటేశ్వర్లు, నెక్కొండ మోడల్ స్కూల్ ఆంగ్ల అధ్యాపకుడు గుగులోత్ శేఖర్ సర్టిఫికెట్లు అందుకున్నారు. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్‌మెంట్, లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన, వ్యక్తిగతమైన సమస్యలు, ఆటంకాలను అధిగమించడానికి వారి సేవలను వినియోగించుకునేందుకు అర్హత కల్పించింది. ఖమ్మంలో జరిగిన క్యాంపులో వెంకటేశ్వర్లు, శేఖర్‌కు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నర్సంపేట : ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు కోరారు. పట్టణంలోని ఆ యూనియన్ కార్యాలయంలో ఐస్‌క్రీమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌కు యువరాజు హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు. వారికి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేసి లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తలపెట్టినట్లు తెలిపారు. సమావేశం యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుపల్లి కొమురయ్య, కార్యదర్శిగా అజీమ్, ఉపాధ్యక్షుడుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, సభ్యులుగా అన్నెబోయిన రాజు, సారయ్య, రాజు, మహేందర్, నర్సయ్య, శ్రీను, భద్రు, పాషా, తదితరులు పాల్గొన్నారు.